



కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూలో మంగళవారం జరిగిన 13వ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలను అందజేశారు. - వార్త 8లో

## ప్రతిభ చాటి.. ఐదు స్వర్ణాలు సాధించి



పాలడుగు నవ్యశ్రీ

ఒకటే కాదు రెండు కాదు.. ఐదు బంగారు పతకాలు సాధించి ప్రతిభ చాటారు జేఎన్టీయూ ఈసీఈ విద్యార్థిని పాలడుగు నవ్యశ్రీ. మంగళవారం హైదరాబాద్‌లోని జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవం వర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఐదు పతకాలు అందుకున్నారు. ఈసీఈ విభాగంలో ఉత్తమ ప్రతిభకు ఒకటి, దివంగత టీవీవీ నరసరాజు స్మారక ఎండోమెంట్ పతకంతోపాటు, వర్సిటీ అనుబంధ కళాశాలల్లో ఉత్తమ విద్యార్థిని విభాగంలో ప్రతిభ కనబరిచినందుకు వేదవతి బంగారు పతకం సాధించారు. వర్సిటీ అనుబంధ కళాశాలల్లో అన్ని బ్రాంచీలలో ఉత్తమ విద్యార్థినిగా అయిదే శేషు ప్రతిభా పతకం, వర్సిటీ అన్ని అనుబంధ, గుర్తింపు పొందిన కళాశాలల్లోని అన్ని బ్రాంచీలలో మొదటి ర్యాంకు సాధించినందుకు దివంగత డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ఎండోమెంట్ బంగారు పతకం సొంతం చేసుకున్నారు.
-న్యూస్‌టుడే, కూకట్‌పల్లి

# ఆగస్టు 14లోపే బీటెక్ అడ్మిషన్లు క్లోజ్

- లేటరల్ ఎంట్రీకి కూడా
- అన్ని రాష్ట్రాలకు ఏఐసీటీఈ ఆదేశాలు జారీ
- ఆగస్టు 14 నుంచే ఫస్టియర్ క్లాసులు



హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): బీటెక్ ఫస్టియర్ అడ్మిషన్లను ఆగస్టు 14లోపు ముగించాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఆదేశించింది. పాలిటెక్నిక్ కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో అడ్మిషన్లు కల్పించే ల్యాటరల్ ఎంట్రీ అడ్మిషన్లను సైతం ఆగస్టు 14లోపే పూర్తిచేయాలని గడువు విధించింది. ఇంజినీరింగ్ ఫస్టియర్ క్లాసులను ఆగస్టు 14 నుంచే ప్రారంభించాలని ఇటీవల ఏఐసీటీఈ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. నిరుడు అక్టోబర్ 23 లోపు పూర్తిచేయాలని ఆదేశించగా, ఈ సారి ఆగస్టులోపే పూర్తిచేయాలని ఏఐసీటీఈ ఆదేశాలిచ్చింది. అంటే విద్యాసంవత్సరం దాదాపు రెండు నెలలు ముందుకు జరగనున్నది. ఈనెల 30లోపు తాము ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతులిస్తామని, జూలై 31లోపు యూనివర్సిటీలు, బోర్డులు అనుమతులివ్వాలని కోరినట్టు తెలిపింది. పీజీడీఎం, పీజీసీఎం కోర్సుల్లో అడ్మిషన్లకు జూలై 31 గడువుగా విధించింది. ఆగస్టు 1 నుంచి క్లాసులు నిర్వహించాలన్నది. దేశంలోని సాంకేతిక విద్యాసంస్థలకు ఏఐసీటీఈ ఏటా అనుమతులిస్తున్నది.

**అన్నింటికీ అనుమతులొచ్చేనా..?**

తెలంగాణలో 175 ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. ఏఐసీటీఈ ఇచ్చిన మొత్తం సీట్లకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంలేదు. 2024-25 విద్యాసంవత్సరంలో ఏఐసీటీఈ 1,29,367 ఇంజినీరింగ్ ఫస్టియర్ సీట్లకు అనుమతి ఇచ్చింది. అయితే జేఎన్టీయూ, సాంకేతిక విద్యాశాఖలు 1,18,778 సీట్లకు మాత్రమే అనుమతులు ఇచ్చాయి. వీటిలో కన్వీనర్ కోటా, యాజమాన్య కోటా సీట్లున్నాయి. అంటే ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిన వాటిలో 10,589 సీట్లకు రాష్ట్రం కోతపెట్టింది. మరో 14 కాలేజీల్లో కోర్సుల కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వకపోవడంతో మరో 7వేల సీట్లకు కోతపడనున్నది. ఈ సారి ఏఐసీటీఈ ఇచ్చిన మొత్తం సీట్లకు రాష్ట్రప్రభుత్వం అనుమతినిస్తుందా..? అన్న అనుమానాలొస్తున్నాయి.



**HIGH | HOPES** The institute awarded 91,840 degrees for different courses

# Education must serve society: Gov.

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 3

Education is meaningful only when it goes beyond individual success and contributes to society, said Telangana Governor and JNTUH Chancellor Jishnu Dev Varma, addressing graduates at the university's 13th convocation on Tuesday.

This year, 91,840 degrees were awarded across undergraduate, postgraduate, doctoral and PharmD programmes, a scale university officials say the reach of affiliated institutions and the demand for engineering and applied sciences education in the state.Behind the numbers lies a broader institutional transition. Over the last academic year, JNTUH secured ₹498 crore in research funding from central and state agencies, marking one of its highest tallies to date. Administrators attribute the growth to a stronger push for research-oriented academic work and more competitive grant applications from faculty.

Additionally, 237 students from 25 countries have enrolled in JNTUH. Officials say this trend is supported by the adoption of NEP-driven reforms, including skill-based curricula, digital integration and more flexible academic structures.

Vice Chancellor Prof. T. Kishan Kumar Reddy, addressing the gathering, talked about the university's launch of the R25 curriculum, designed to make education more industry-aligned and skill-focused. He noted that recent recognitions such as the CII Haritha Haram Award and the National NSS Award were evidence of the university's commitment to sustainability and community engagement.

The Governor urged students to apply their learning beyond professional goals. "We are in a time of fast-moving technology, but values, creativity and ethical direction must guide how we use it," he said. He also stressed the role of India's youth in leading the country towards self-reliance and innovation-led development.

University officials say the next phase for JNTUH will involve strengthening research ecosystems, building long-term international collaborations, and ensuring equity in access to science and technology education.




Governor and JNTUH Chancellor Jishnu Dev Varma, presents degree to students at the university's 13th convocation on Tuesday. — DC

## ఎంతో ఆనందంగా ఉంది..



గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. 5 గోల్డ్ మెడల్స్ రావటంతో ఆనందంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతోనే ఇది సాధ్యమైంది.

-నవ్యశ్రీ, ఈసీఈ విభాగం

## నా కల సాకారమైంది



సివిల్ ఇంజినీరింగ్‌లో 3 గోల్డ్ మెడల్స్ వచ్చాయి. మా నాన్న ఉపాధ్యాయుడు. ఎంతోమంది విద్యార్థులకు చదువు గొప్పతనం గురించి చెబుతుంటారు. నా తల్లిదండ్రుల కృషి చాలా ఉంది.

- పి.సుప్రియ, సివిల్ ఇంజినీరింగ్



నా 'బంగారమే': కుమార్తెను ముద్దాడుతున్న ఓ తల్లి



వేదికపై పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వర్సిటీ అధికారులు

## జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలి

### జేఎన్‌టీయూహెచ్ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 3: జ్ఞానార్జనతో పాటు దానిని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడమే నిజమైన విద్య అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం నగరంలోని జేఎన్‌టీయూహెచ్ 13వ స్నాతకోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న తరుణంలో విద్యార్థులు సృజనాత్మకత, నైతికత, మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు, సమాజ సేవలో జేఎన్‌టీయూ వర్సిటీ అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా వర్సిటీ రూ.498 కోట్ల పరిశోధన నిధులను పొందడం అభినందనీయం. అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించడంతో 25 దేశాల నుంచి 237 మంది విదేశీ విద్యార్థులు జేఎన్‌టీయూహెచ్‌లో చదవడం విశ్వవిద్యాలయ వైవిధ్యాన్ని గ్లోబల్ గుర్తింపును చాటుతోందని వివరించారు. అనంతరం 2023-24 సంవత్సరానికి గాను 91,840 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. ఆయా కోర్సుల్లో ఉత్తమంగా రాణించిన 74 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను బహూకరించారు. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి కిషన్ కుమార్‌రెడ్డి, రెక్టార్ విజయ్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 74 మంది బంగారం

### జేఎన్‌టీయూ స్నాతకోత్సవంలో గవర్నర్ నుంచి గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులు

### వర్సిటీ, అనుబంధ కాలేజీల స్టూడెంట్స్ ప్రతిభ

జేఎన్‌టీయూ స్నాతకోత్సవంలో 2023-24 విద్యా సంవత్సరంలో వర్సిటీ అనుబంధ కాలేజీల్లో ప్రతిభ చూపిన 74 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వీరి చేతులమీదుగా ప్రదానం చేశారు. మొత్తంగా ఈ విద్యా సంవత్సరంలో 92,118 మంది డిగ్రీలు పూర్తిచేసినట్లు వీసీ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి ప్రకటించారు. 77,559 మంది గ్రాడ్యుయేట్స్, 13,063 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్, 950 మంది డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, 305 మంది డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీతోపాటు మరో 241 మంది డిగ్రీలు అందుకున్నారు.

హైదరాబాద్ సిటీ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి)

### స్కాలర్‌షిప్‌తో చదువుకున్నా



[illegible]

సుప్రియ (సివిల్‌లో 3 గోల్డ్ మెడల్స్)

### ఫలితం దక్కింది

[illegible]

### కొడుకు గ్రాడ్యుయేట్.. తండ్రి పీహెచ్‌డీ

[illegible]





### ఈసీఈలో ఐదు గోల్డ్ మెడల్స్



[illegible]

### మామయ్య సహకారంతో చదువుకున్నా



[illegible]

# ఆంధ్రజ్యోతి



## విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

- జేఎన్‌టీయూ 13వ స్నాతకోత్సవంలో గవర్నర్
- ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాములకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

హైదరాబాద్ సిటీ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో సమస్యల పరిష్కారానికి విద్యార్థులు పరిశోధనలపై ఎక్కువ దృష్టి సారించాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మంగళవారం నిర్వహించిన 13వ స్నాతకోత్సవానికి గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ నైపుణ్యాలతో మానవాళికి ప్రయోజనం చేకూర్చాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను గ్రాడ్యుయేట్స్, పోస్ట్‌గ్రాడ్యుయేట్స్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలో కలిపి 91,804 మంది జేఎన్‌టీయూ నుంచి పట్టాలు పొందినారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. జేఎన్‌టీయూలో పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నామని, వివిధ సంస్థల నుంచి జేఎన్‌టీయూకు పరిశోధనల కోసం రూ.498 కోట్ల నిధులు సేకరణ జరిగిందన్నారు. అంతేకాకుండా పరిశోధనలపై జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. జేఎన్‌టీయూలో 25 దేశాలకు చెందిన 237 మంది విదేశీ విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇది [illegible] ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. ఈ స్నాతకోత్సవంలో ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాములకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (హానరీ కాజ్) ప్రదానం చేశారు. ఈ స్నాతకోత్సవంలో వీసీ డాక్టర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానం అమలులో విశ్వవిద్యాలయం అగ్రగామిగా నిలుస్తుంది




- రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ ) అమలులో విశ్వవిద్యాలయం అగ్రగామిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ 13వ స్నాతకోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ ప్రధాన అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది అందరినీ అభినందిస్తూ, యూనివర్సిటీ సగటు శతాబ్దం (50 ఏండ్లు) పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 91,840 డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. వీటిలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, డాక్టరేట్ ప్రోగ్రాములు ఉన్నాయి. పతక విజేతలకు అభినందనలు తెలుపుతూ, ఈ విజయం లలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల మద్దతు అమోఘం అని పేర్కొన్నారు. నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత , అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదని గవర్నర్ కొనియాడారు. ఈ సందర్భంగా రూ.498 కోట్ల పరిశోధన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి పొందినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణలో భాగంగా 25 దేశాల నుండి 237 విదేశీ విద్యార్థులు జేఎన్‌టీయూ హెచ్‌లో చేరడం విశ్వవిద్యాలయ వైవిధ్యాన్ని గ్లోబల్ గుర్తింపును చాటుతోందని వివరించారు. జ్ఞానాన్ని సంపాదించడమే కాదు, దాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడమే నిజమైన విద్య" అని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులు సృజనాత్మకత, నైతికత, మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. స్వావలంబిత భారత్ దిశగా యువత ముందుండి నడిపించాలన్నారు. చివరగా, శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు, సమాజ సేవలలో విశ్వవిద్యాలయం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ, అన్ని విభాగాల కృషిని అభినందించారు.

## టెక్నికల్ విద్యలో జేఎన్టీయూ అగ్రగామి

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

[illegible]

